క్లుప్తంగా

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



ఎంజీఎం: ఫ్లోరెన్స్ నైటింగెల్ జయంతిని పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల ప్రాంగణంలో సూపర్ ఆస్పత్రిలో నర్సుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నర్సులను సన్మానించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి అనిల్ బాలరాజు, మురళి, చంద్రశేఖర్, నర్సింగ్ సూపరింటెండెంట్ సుశీల, మార్గరెట్ తదితరులు పాల్గొన్నారు.

సంతోష్ కుమార్ మృతి పార్టీకి తీరని లోటు



హన్మకొండ: సంతోష్ కుమార్ అకాల మరణం పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దోమకుంట్ల సంతోష్ కుమార్ సంతాప సభ పార్టీ 30వ డివిజన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సంతోష్ కుమార్ గొప్ప మానవతావాది, సమాజ సేవకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి, జనార్దన్ గౌడ్, సారం రఘు, రాజశేఖర్, కారు ఉపేందర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మల్ల కట్టయ్యకు నివాళి



ఖిలా వరంగల్: కరీమాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో దళిత నాయకుడు బొమ్మల్ల కట్టయ్య వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య, బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు హాజరై కట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొమ్మల కట్టయ్య చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో ఎర్రగట్టు స్వామి, రౌతు రమేష్, తరాల రాజమణి, సుజాత, శంకర్, గౌతమ్, నిశాంత్, రవితేజ్, నీలం మల్లేశం, రాహుల్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు ఫ్రిజ్ బహూకరణ



ఖిలా వరంగల్: వరంగల్ ఆర్టీఏ జంక్షన్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలకు సుమారు రూ.45వేల విలువైన వాటర్ ఫ్రిజ్‌ను వరంగల్ రంగశాయిపేటకు చెందిన రిషి నందు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరు యోగానంద్ శనివారం బహూకరించారు. కార్యక్రమంలో ఆర్‌సీఓ విద్యారాణి ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు




రామన్నపేట: శివానంద గురు ట్రస్టు ఆధ్వర్యంలో మండిబజార్‌లో మజ్జిగ కేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. ఎండలు మండుతున్న క్రమంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలతో ప్రయాణికులకు కొంత ఉపశమనం కలుగుతుందని శివానంద గురు ట్రస్టు చైర్మన్ గోపీచంద్ పేర్కొన్నారు. బండారు సాయినారాయణ, పబ్బతి నరేష్, సంపత్, రాంప్రసాద్, మురళి పాల్గొన్నారు.

కడియం శ్రీహరికి సన్మానం

హసన్‌పర్తి: స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సన్మానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోమటిపల్లిలోని కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ ఇంటికి కడియం వచ్చారు. దాంతో ఆయనను శ్రీనివాస్ శనివారం సన్మానించారు.

బీసీ సెల్ అధ్యక్షుడిగా సంతోష్



హసన్‌పర్తి: కాంగ్రెస్ 66వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొండమీది సంతోష్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ శనివారం ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన వారికి సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ ప్రచారం



రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న సుధీర్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు

మడికొండ: బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ మడికొండ, రాంపూర్‌లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఓట్లు అభ్యర్థించారు. అలాగే, రాంపూర్‌లో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం లేదని, కేంద్రంలో బీజేపీ పదేళ్ల అధికారంలో ఉండి రాష్ట్రానికి మొండి చేయి చూపిందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగారపు విరేష్, రొయ్యల లక్ష్మణ్‌కుమార్, వెన్నమల్ల రమేష్, ఈదురు అనిల్, ఉల్సి రవీందర్, పేపర్ రవీందర్, మునిగాల డానియల్, తక్కళ్లపెల్లి రవీందర్ రావు, విజయ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కావ్యను గెలిపించాలని సీపీఎం ప్రదర్శన



ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సీపీఎం నాయకులు

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ పార్టీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం నుంచి హనుమకొండ చౌరస్తా వరకు శనివారం ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేయడానికి బీజేపీ ప్రయత్నించడం హేయమైన చర్య అని విమర్శించారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని, హస్తం గుర్తుకు ఓటేసి కావ్యను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, ఉప్పలయ్య, వీరన్న, వెంకట్, రవి, సాంబయ్య, రమేష్, మౌనిక, లింగమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి రమేష్ ద్విచక్ర వాహన ర్యాలీ



మడికొండలో బైక్ ర్యాలీలో పాల్గొన్న రమేష్, తదితరులు

మడికొండ: ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో శనివారం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ మడికొండలో కార్యకర్తలతో కలిసి ఖండాల దాబా నుంచి మడికొండ పెద్దమ్మ ఆలయం వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ద్వారానే దేశం భద్రంగా ఉంటుందని, దేశం అభివృద్ధి చెందాలంటే మరోసారి మోదీనే రావాలని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే వరంగల్‌ను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి, పానగోటి వెంకట్‌రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, ముత్తోజు సురేష్, కుందూరు రాజేష్‌రెడ్డి, దువ్వ నవీన్, బండ రాజు, మాచర్ల రంజిత్, దార ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం రద్దుతో జీవితాలు అంధకారం



ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి: రాజ్యాంగాన్ని రద్దు చేస్తే జీవితాలు అంధకారమవుతాయని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శనివారం హసన్‌పర్తి మండలంలోని వంగపహాడ్, సిద్ధాపురం, అర్వపల్లి, బైరాన్‌పల్లి, మల్లారెడ్డిపల్లి, సూదన్‌పల్లిల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లిల్లు తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీజేపీకి ఓటు వేస్తే రాజ్యాంగం రద్దవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్‌కుమార్ రెడ్డి, మేర్గు రాజేష్, మాజీ సర్పంచ్‌లు మదన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, మాజీ కార్పొరేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

'అప్పుడు వర్గీకరణ ఎందుకు చేయలేదు'



సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

నయీంనగర్: 10 ఏళ్లు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఎందుకు చేయలేదని క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీతో మందకృష్ణ మాదిగ కుమ్మక్కై మరోసారి దళిత జాతిని మోసం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు, క్రైస్తవులు, మైనార్టీలు, బీసీల అభివృద్ధి జరగలేదని ధ్వజమెత్తారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వకుండా వారి రిజర్వేషన్ రద్దు చేసిందన్నారు. మణిపూర్‌లో మారణహోమం జరిగినా ప్రధాని మోదీ ఒక్కమాట కూడా మాట్లాడలేదని, అలాంటి ప్రభుత్వానికి మంద కృష్ణ మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో దళిత క్రిస్టియన్ జాతీయ నాయకుడు బోడ డిన్న, పాస్టర్లు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటెయ్యాలని చెప్పడం సిగ్గుచేటు



మాట్లాడుతున్న దొమ్మాటి సాంబయ్య

హన్మకొండ చౌరస్తా: ఆనాడు తన భూమి కబ్జా చేశాడని అరూరి రమేష్‌పై కేసులు పెట్టిన మంద కృష్ణ మాదిగ.. నేడు బీజేపీకి ఓటేసి అరూరి రమేష్‌ను గెలిపించాలని కోరడం సిగ్గుచేటని టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య విమర్శించారు. హనుమకొండలోని డీసీసీ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబయ్య మాట్లాడారు. ధరణిలో పేర్లు, సర్వే నంబర్లు మారడంతో అడ్డూ అదుపు లేకుండా కబ్జాలు చేసిన వ్యక్తికి ఓటు వేయాలని చెప్పడం బాధాకరమని వాపోయారు. దళితులను గుడిలోకి రానివ్వకుండా అంటరానితనం అంటగట్టి దూరం పెట్టిన బీజేపీని దళిత, క్రైస్తవ జాతి అంగీకరించదన్నారు. చేతి గుర్తుకు ఓటేసి డాక్టర్ కడియం కావ్యను గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, నాయకులు నమిండ్ల శ్రీనివాస్, జన్ను పరంజ్యోతి, ఆనంద్‌పాల్, మల్లేష్, అమృతరావు, చింత ప్రకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతం పెంచేందుకు కృషి

కాజీపేట: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గరపడుతున్నా కొద్ది అధికారుల్లో హడావిడి పెరిగిపోతోంది. వేసవి ఎండలు మండిపోతుండటంతో పట్టణ ఓటర్లు ఓట్లు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు వస్తారో లేదోననే భయంతో వారికి కావాల్సిన కనీస సౌకర్యాల కల్పనకు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కాజీపేట పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ఓటర్లకు చల్లదనంతో ఉపశమనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల ప్రాంగణంలో టెంట్లు, కుర్చీలు, కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని భావించి ఎలక్ట్రీషియన్లకు అడ్వాన్స్‌లు ఇచ్చారు. గదుల్లో ఉండే అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎండ వేడిమికి ఇబ్బంది పడకుండా చల్లని తాగునీరు అందించాలని నిశ్చయించారు.

ఎంటీఎం విభాగం హెడ్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ అండ్ మాస్టర్ ఆఫ్ టూరిజం (ఎంటీఎం) విభాగం ఇన్‌చార్జ్ అధిపతిగా శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌ను పలువురు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు సన్మానించారు. సోషల్ సైన్స్ డీన్ హిస్టరీ విభాగం ప్రొఫెసర్ మనోహర్, కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ కేయూ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ గడ్డం కృష్ణ, పార్ట్‌టైం అధ్యాపకులు డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ సంజీవ, డాక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ మృతి

మామునూరు: ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి ఏఆర్ కానిస్టేబుల్ మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి మామునూరు పోలీస్ స్టేషన్‌పరిధి గణేష్‌నగర్ కాలనీలో జరిగింది. బంధువులు, పోలీసుల కథనం ప్రకారం వరంగల్ 43వ డివిజన్ గణేష్‌నగర్ కాలనీకి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ హాతిరాం జాదవ్ (49) హనుమకొండ హెడ్ కొంటర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం విధులు ముగించుకుని ఇంటికి చేరిన ఆయన.. ఉక్కపోత ఎక్కువగా ఉందని భార్య కీర్తితో కలిసి భవనంపైకి సేద తీరేందుకు వెళ్లారు. విద్యుత్ సరఫరా నిల్చిపోవడంతో ఇంట్లోకి వస్తుండగా మెట్లపై ఆకస్మాత్తుగా కాలు జారి కిందపడి పోయాడు. కుటుంబ సభ్యులు అతడిని ఎంజీఎంకు తరలించగా శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



విద్యారణ్యపురి: ఓటరు అవగాన కార్యక్రమంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అసోసియేషన్ బాధ్యులు



హసన్‌పర్తి: ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అసోసియేషన్ బాధ్యులు

విద్యారణ్యపురి: ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి కోరారు. హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ప్లకార్డులతో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడండి

కేయూ క్యాంపస్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కాకతీయ యూనివర్సిటీ అంబేద్కర్ స్టడీ సెంటర్ మాజీ డైరెక్టర్, ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు.

ఓటు వినియోగం.. కర్తవ్యం

హసన్‌పర్తి: ఓటు హక్కు వినియోగాన్ని కర్తవ్యంగా భావించాలని కోరుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విద్యారణ్యపురి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. 55, 56, 57వ డివిజన్‌ల్లో ఓటర్లను చైతన్య పరిచారు. అనంతరం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందని గుర్తుచేశారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

హన్మకొండ: తనను గెలిపిస్తే విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. హనుమకొండ శ్యామల దుర్గాదాస్ కాలనీలోని శ్యామల గార్డెన్స్‌లో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆడబిడ్డను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కురిమిళ్ల రమేష్, నాయకులు భద్రయ్య, శృంగారపు భాస్కర చారి, రుద్రోజు మణీంద్రనాథ్, కలకోటి శ్రీధర్, సలేంద్ర జక్కన్న, తాటికొండ రమణాచారి, సిద్దోజు రాము, నర్సింహాచారి, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, తదితరులు పాల్గొన్నారు.

తమలపాకులతో శ్వేతార్కుడికి అభిషేకం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో జరుగుతున్న వసంతోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారు పంచవర్ణ శోభితంగా భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష తమలపాకులతో శ్వేతార్కుడికి అభిషేకం జరిపించారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్‌తో పాటు పుర ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు సామూహికంగా అష్టలక్ష్మి పూజ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. నిత్యపూజలతో పాటు శ్వేతార్క గణపతి మూలమంత్ర లక్ష్మీగణపతి, గణపతి అధర్వణ శీర్ష మన్యుసూక్త సంపుటి హోమాలు జరిపించారు. అన్నపూర్ణ భవనంలో మహాన్నదానం చేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ఆలయంలో భక్తులకు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. పలు వైద్య నిపుణులు హాజరుకానున్న శిబిరాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శర్మ సూచించారు.

సంక్షిప్తంగా

కడియం కావ్యకు ఆర్యవైశ్యుల మద్దతు

ఖిలా వరంగల్: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకత్వం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన సందర్భంగా హనుమకొండలో ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను వరంగల్ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు మునుగోటి రమేష్ శనివారం కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించి సన్మానించారు. కావ్య గెలుపు కోసం ఆర్యవైశ్యులు పనిచేయనున్నారని తెలిపారు.

కావ్య గెలుపు కోరుతూ ప్రచారం

హసన్‌పర్తి: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. 66వ డివిజన్‌లోని పలు కాలనీల్లో తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, నాయకులు ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరి వెంకటేశ్వర్లు, వీసం సురేందర్‌రెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్, రామరాజు, జె.రవి, పుల్లా రవి, పెద్దమ్మ నర్సింహారాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

వరంగల్ అర్బన్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని మాజీ మేయర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా ప్రకాశ్‌రావు కోరారు. బట్టల బజార్, చమన్, పిన్నావారి వీధి, ఎల్లంబజార్, తదితర ప్రాంతాల్లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రజినీకాంత్, ప్రభు, కృష్ణమూర్తి, చాంద్ పాషా, ప్రవీణ్, అజీమ్, ఆరిఫ్, సోను, సోహైల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మాదిగల మద్దతు

కాశిబుగ్గ: కాంగ్రెస్ పార్టీకి మాదిగల మద్దతు అని, మాదిగలు, మాదిగ ఉపకులాలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ఎమ్మార్పీఎస్ (మేడి పాపయ్య వర్గం) జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లెమెంట్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ తూర్పు ఇన్‌చార్జ్ వక్కల కుమార్ ఆధ్వర్యంలో ప్రతాప్‌నగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి ఇంతవరకు బీజేపీ చేయలేదని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల సుదర్శన్, చింత జోసెఫ్, బొట్ల రమేష్, కొంగర స్వామి, ఆంజనేయులు, యాకుబ్, ఆనందం, భిక్షపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఉమ్మడి జిల్లా బోయల మద్దతు

మడికొండ: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి వరంగల్ జిల్లా బోయ వాల్మీకిల మద్దతు తెలుపుతున్నట్లు వాల్మీకి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బోగి కృష్ణమూర్తి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నిగ్గుల వెంకటప్రసాద్ ప్రకటించారు. మడికొండలో మడికొండ బోయ వాల్మీకి సంఘం అధ్యక్షుడు బోగి లింగమూర్తి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కంచనపెల్లి వెంకటయ్య, బోగి లింగయ్య, నిగ్గుల సాంబయ్య, కుర్ల మోహన్, మినుగు యాదగిరి, ముచ్చు అజయ్, బోగి విజయ్‌కుమార్, మండల రఘు, పెనుకుల రవీందర్, నిగ్గుల రవి, బోగి రవి, వెంకటయ్య, సాంబయ్య, ఐలయ్య, రవి పాల్గొన్నారు.

కుల గణనతోనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం

కాజీపేట: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే కుల గణన జరిగి తీరుతుందనే ఆశాభావాన్ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ వ్యక్తం చేశారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందనే నమ్మకంతోనే బీసీ సంక్షేమ సంఘం లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిందని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘంతో కలిసి నడుస్తున్న సభ్యులందరు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలని బైరి రవికృష్ణ గౌడ్ కోరారు.

35వ డివిజన్‌లో కాంగ్రెస్ బైక్ ర్యాలీ

కాశిబుగ్గ: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలంటూ కాంగ్రెస్ నాయకులు శనివారం 35వ డివిజన్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నాయకులు రేణుకుంట్ల శివకుమార్, కొత్తపల్లి శ్రీనివాస్, శ్రీరాం రాజేష్, కొత్తూరు రాజు, చిప్ప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించాలి

వరంగల్: రాజ్యాంగాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజీమతుల్లా హుస్సేనీ అన్నారు. వరంగల్ నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ అధికారంలోకి రావాలనుకుంటోందని విమర్శించారు. చేతి గుర్తుకు ఓటేసి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నవీన్‌రాజ్, మీసాల ప్రకాశ్, నల్లగొండ రమేష్, మహ్మద్ అయూబ్, కార్పొరేటర్ ఫుర్కాన్, రాజనాల శ్రీహరి, ఎంఏ.జబ్బార్, చాంద్‌పాషా, అజహర్, ఫక్రుద్దీన్, సమీనా, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ

ఖిలా వరంగల్: వరంగల్ రంగశాయిపేటలోని మహంకాళి మైదానంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. శంభునిపేట జంక్షన్, పెట్రోల్ బంక్, హెడ్ పోస్టాఫీసు, వరంగల్ చౌరస్తా మీదుగా పోచమ్మమైదానం వరకు ర్యాలీ సాగింది.

14వ డివిజన్‌లో..

వరంగల్: బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ 14వ డివిజన్ బాలాజీనగర్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ మారెపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రచార ర్యాలీలో పత్రి రాజా, పోషాలు, యాదగిరి, మల్లయ్య, నవీన్, కల్యాణ్, వీరాచారి, గోవింద్, సత్యం, అశోకచారి, అఫ్జల్, అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో బీఆర్ఎస్ ప్రచారం

హసన్‌పర్తి: లోక్‌సభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. భీమారం, గోపాలపురం, ముచ్చర్ల, కోమటిపల్లి, హసన్‌పర్తి, గుండ్లసింగారం, సీతంపేట, బైరాన్‌పల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అటికం రవీందర్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, ఆత్మ మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, రైతు బంధు సమితి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు విక్టర్‌బాబు, దేవస్థాన మాజీ చైర్మన్ చింతల లక్ష్మణ్, జన్ను కిషన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాదిగ ఐక్యవేదిక మద్దతు

కాజీపేట: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌కు లోక్‌సభ ఎన్నికల్లో మద్దతునిస్తున్నట్లు కాజీపేట పట్టణ మాదిగ ఐక్య వేదిక నాయకులు తెలిపారు. ఈమేరకు బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, సుధీర్‌కుమార్‌కు తీర్మాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బరిగెల వినయ్, మంద శ్రీనివాస్, పిట్టల కల్యాణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

ఖిలా వరంగల్: అరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వరంగల్ 41వడివిజన్ శంభునిపేట విశ్వనాథకాలనీలో కాలనీ అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నె వాసుదేవ్, పెండ్యాల రమేష్, శివకృష్ణ, తిరుపతి, సాంబరాజు, గోపి, మురళి, దేవేందర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి టీడీపీ మద్దతు

హన్మకొండ: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తెలుగు దేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హనుమకొండ హంటర్‌రోడ్డులోని వేద బాంక్వెట్ హాల్‌లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, పార్టీ పార్లమెంట్ ప్రభారి వి.మురళీధర్ గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, బీజేపీ హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, గంట రవికుమార్‌ను టీడీపీ నాయకులు శనివారం కలిసి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో టీడీపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జీఎల్.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి నల్లకుంట రవికుమార్, కార్యాలయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, నాయకులు బైరపాక ప్రభాకర్, కుసుమ శ్యామ్, కందుకూరి శ్రీనివాస్, జనార్దన్ రావు, హనుమకొండ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి

కాశిబుగ్గ: బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బండా ప్రకాశ్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, బస్వరాజు సారయ్య మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఖిలా వరంగల్: సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్ నేతృత్వంలో మండల ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘం (పీఏసీఎస్) కార్యవర్గ సభ్యులు బండి బాబురావు, తోట కూరి నర్సయ్య, జూలూరి శ్రవణ్, బిల్ల హరేందర్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆహ్వానించారు. అలాగే మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ బైరి రామేశ్వర్, గుండు సదానందం, గౌడ సాంబయ్య, అనుమాండ్ల రమేష్ పార్టీలో చేరగా వారిని ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌ను వీడిన రాజనాల

వరంగల్ చౌరస్తా: తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు రాజనాల శ్రీహరి శనివారం పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.